DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం 28-04-2026

## మణికొండలో బిఆర్ఎస్ నిరసన గళం



- శ్మశానవాటిక దారిని పునరుద్ధరించాలని డిమాండ్
- నరసింహస్వామి ఆలయం వద్ద శాంతియుత నిరసన
- ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వీడాలి
- బిఆర్ఎస్ అధ్యక్షుడు సీతారం ధూళిపాళ
- మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు

12




# బంకుల్లో నో స్టాక్




- నో స్టాక్ తో నిలిచిపోయిన నగరం"
- ఇంధనం కోసం గంటల తరబడి క్యూలు
- రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఇదే పరిస్థితి
- మండుటెండల్లో పెట్రోల్ కోసం పడిగాపులు
- క్రెడిట్ ఎత్తివేతతో బంకుల మూత"

2

## హైదరాబాద్ లో ఇంధన కొరత

రాష్ట్రంలో ఇంధన కొరత తీవ్రరూపం దాల్చింది. మహానగరంతో పాటు పలు పట్టణాల్లో పెట్రోల్, డీజిల్ సరఫరా నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనేక పెట్రోల్ బంకుల వద్ద 'నో స్టాక్' పరిస్థితులు నెలకొనగా, స్టాక్ ఉన్న కొద్ది బంకుల వద్ద భారీగా వాహనాలు క్యూలు కడుతున్నాయి. ఉదయం వేళల నుంచే బంకుల వద్ద బారులు తీరిన వాహనాలు గంటల తరబడి నిలిచిపోతున్నాయి. హైదరాబాద్,ఏప్రిల్ 28,(డిడి9 వార్త)



12

## ధర్మం అంటే పూజ కాదు అది ఒక జీవన మార్గం

ఆధునికతలో మన మూలాలను మర్చిపోవద్దు

## మైనర్ బాలికపై అఘాయిత్యం



- నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష
- రాజేంద్రనగర్ పోక్సో కోర్టు చారిత్రక తీర్పు

6

## శ్రీ మల్లూరు లక్ష్మీనరసింహస్వామి మహా జాతర ప్రారంభం



3

- ఏప్రిల్ 27 నుంచి మే 6 వరకు పది రోజులపాటు ఉత్సవాలు –
- భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు



# బంకుల్లో నో స్టాక్




- నో స్టాక్ తో నిలిచిపోయిన నగరం"
- ఇంధనం కోసం గంటల తరబడి క్యూలు
- రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఇదే పరిస్థితి
- మండుటెండల్లో పెట్రోల్ కోసం పడిగాపులు
- క్రెడిట్ ఎత్తివేతతో బంకుల మూత"

## హైదరాబాద్ లో ఇంధన కొరత

**రాష్ట్రంలో ఇంధన కొరత తీవ్రరూపం దాల్చింది. మహానగరంతో పాటు పలు పట్టణాల్లో పెట్రోల్, డీజిల్ సరఫరా నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనేక పెట్రోల్ బంకుల వద్ద 'నో స్టాక్' పరిస్థితులు నెలకొనగా, స్టాక్ ఉన్న కొద్ది బంకుల వద్ద భారీగా వాహనాలు క్యూలు కడుతున్నాయి. ఉదయం వేళల నుంచే బంకుల వద్ద బారులు తీరిన వాహనాలు గంటల తరబడి నిలిచిపోతున్నాయి.**

**హైదరాబాద్,ఏప్రిల్ 28,(డిడి9 వార్త)**

అసలే ఎండాకాలం కావడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. తీవ్ర ఉష్ణోగ్రతల మధ్య వాహనదారులు పెట్రోల్ కోసం పడిగాపులు కాచాల్సి వస్తోంది. కొంతమంది వాహనదారులు నీడలేని ప్రదేశాల్లో గంటల తరబడి వేచి ఉండాల్సి రావడంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కొన్నిచోట్ల మహిళలు, వృద్ధులు కూడా ఇబ్బందులు పడుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఇంధన కొరతకు ఆయిల్ కంపెనీలు క్రెడిట్ ఫెసిలిటీని ఎత్తివేయడమే ప్రధాన కారణమని బంకు యజమానులు చెబుతున్నారు. ఇప్పటివరకు క్రెడిట్ పై ఇంధనం పొందుతున్న బంకులు, ప్రస్తుతం నగదు చెల్లింపులు తప్పనిసరి కావడంతో సరఫరా కొనసాగించలేకపోతున్నాయి. వర్కింగ్ క్యాపిటల్ లోపం, బ్యాంకింగ్ పరిమితులు వంటి సమస్యలు దీనికి తోడు కావడంతో అనేక బంకులు కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశాయి. ఒక ప్రాంతంలో బంకులు మూసివేయబడితే సమీప ప్రాంతాల్లో ఉన్న బంకులపై ఒత్తిడి పెరుగుతోంది. దీంతో అక్కడ కూడా కొద్ది సమయంలోనే స్టాక్ పూర్తిగా ఖాళీ అవుతోంది. ఈ ప్రభావంతో నగరంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రధాన రహదారులు, జంక్షన్ల వద్ద వాహనాలు కిలోమీటర్ల మేర క్యూలు కడుతున్నాయి. ఇంధనం కోసం తిరుగుతున్న వాహనదారులు ఒక బంకు నుంచి మరొక బంకుకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. స్టాక్ ఉందన్న సమాచారం అందగానే వాహనదారులు భారీగా అక్కడికి చేరుకోవడంతో క్యూలు మరింత పెరుగుతున్నాయి. కొన్నిచోట్ల వాహనదారుల మధ్య వాగ్వాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఆటో, క్యాబ్ డ్రైవర్లు ఈ పరిస్థితితో తీవ్రంగా నష్టపోతున్నారు. రోజువారీ ఆదాయంపై ఆధారపడే ఈ వర్గం వాహనదారులు ఎక్కువసేపు క్యూలలో గడపాల్సి రావడంతో పనిదినాలు తగ్గిపోతున్నాయి. అత్యవసర సేవలు, సరుకు రవాణా కూడా ఇంధన కొరత ప్రభావంతో ఆలస్యమవుతున్నాయి. ఇంధన కొరతతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో ఆందోళన నెలకొంది. సరఫరా ఎప్పుడు సాధారణ స్థితికి వస్తుందన్నదానిపై స్పష్టత లేకపోవడంతో వాహనదారులు అనిశ్చితిలో ఉన్నారు. నగర జీవనం మొత్తం ఈ సంక్షోభంతో ప్రభావితమవుతోంది.

















# శ్రీ మల్లూరు లక్ష్మీనరసింహస్వామి మహా జాతర ప్రారంభం

- **ఏప్రిల్ 27 నుంచి మే 6 వరకు పది రోజులపాటు ఉత్సవాలు –**
- **భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు**





**మంగపేట ఏప్రిల్ 27డీడీ 9 వార్త**

గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహం వెల్లివిరుస్తోంది. ఏప్రిల్ 27, 2026 నుండి మే 6, 2026 వరకు పది రోజుల పాటు వివిధ భక్తి కార్యక్రమాలు, పూజలు, హోమాలు, ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ప్రతిరోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

**ప్రారంభ రోజున విశేష పూజలు**

ఏప్రిల్ 27న ఉదయం 9 గంటలకు పుణ్యాహవాచనం, హవనాలు, అభిషేకాలు నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఏప్రిల్ 28న ఉదయం 10 గంటలకు ప్రత్యేక అభిషేకాలు, గణపూజలు నిర్వహించి, సాయంత్రం కార్యక్రమాలు కొనసాగుతాయి.

**ప్రతిష్ట, ధ్వజారోహణతో ఉత్సవాల వేడుకలు**

ఏప్రిల్ 29న ఉదయం 9 గంటలకు శ్రీ దేవతల విగ్రహ ప్రతిష్ట, ధ్వజారోహణ, హోమ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సాయంత్రం ప్రత్యేక పూజలు, హారతులు, తీర్థప్రసాదం పంపిణీ జరుగుతుంది. ఏప్రిల్ 30న ఉదయం పూజలు కొనసాగి, రాత్రి 9 గంటలకు చండీహోమం, సుందర హోమం నిర్వహించబడతాయి.

**తిరుకల్యాణ మహోత్సవం ప్రధాన ఆకర్షణ**

మే 1న మధ్యాహ్నం 12:32 గంటలకు అభిజిత్ లగ్నంలో తిరుకల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. సాయంత్రం హోమాలు, బలిప్రదానం, తీర్థ ప్రసాదం నిర్వహిస్తారు. మే 2న ఉదయం పూజలు నిర్వహించి, సాయంత్రం 7 గంటలకు రథోత్సవం నిర్వహించబడుతుంది.

**పల్లకీ సేవలు, వాహన సేవలు,**

సాంస్కృతిక కార్యక్రమాలు మే 3, 4 తేదీల్లో ప్రత్యేక పూజలు, ఆలయ సేవలు కొనసాగుతాయి. మే 5న ఉదయం ఉత్సవమూర్తులకు ప్రత్యేక సేవలు నిర్వహించి, సాయంత్రం 5 గంటల నుంచి పల్లకీ సేవ, నాగబలి, వాహన సేవలు, భజనలు, కీర్తనలు నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం 7 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయి.

**పూర్ణాహుతితో ముగింపు**

మే 6న ఉదయం 10 గంటలకు పూర్ణాహుతి, గణపూజతో కార్యక్రమాలు ముగుస్తాయి. అనంతరం 11:30 గంటలకు స్వామివారి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించబడుతుంది.

**భక్తులకు ప్రత్యేక సదుపాయాలు**

ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. ఏప్రిల్ 29న అన్నదానం కార్యక్రమం కూడా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలను గ్రామ ప్రజల సహకారంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నాం. పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున హాజరై దేవతల అనుగ్రహం పొందాలని కోరుకుంటున్నాం," అని నిర్వాహకులు తెలిపారు. "భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశాం. దర్శనం, అన్నదానం, సేవా కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహిస్తాం," అని వారు పేర్కొన్నారు. ఈ పది రోజుల ఆధ్యాత్మిక వేడుకలు గ్రామంలో భక్తి వాతావరణాన్ని నెలకొల్పనున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# మల్లూరులో ఘనంగా సనాతన హిందూ ధర్మ సమ్మేళనం

**మంగపేట ఏప్రిల్ 27డీడీ 9 వార్త**



మంగపేట మండలంలోని మల్లూరు గ్రామంలో మండల స్థాయి సనాతన హిందూ ధర్మ సమ్మేళనం సనాతన ధర్మ హిందూ సమ్మేళన మంగపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల కమిటీ అధ్యక్షులు శ్రీధర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి

అనంతరం ముఖ్య వక్త గా వరంగల్ విభాగ కార్యవహ శ్రీ గద్దె రమేష్ విచ్చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూధర్మం ఔన్నత్యాన్ని గూర్చి వివరించారు. హిందూ అంటే మతం మాత్రమే కాదని, ఒక మనిషి ఉన్నత విలువలతో ఎలా ఉండాలి నేర్పించే గొప్ప జీవన విధానమని తెలిపారు. ప్రపంచీకరణ ప్రభావంతో, పాశ్చాత్య సంస్కృతి వ్యామోహంలో మన విలువలను మనం మర్చిపోవద్దని యువతకు పిలుపునిచ్చారు. సనాతన హిందూ ధర్మ పరిరక్షణ బాధ్యత యువత భుజస్కందాలపై ఉన్నదని, యువత శ్రీ రాముని ఆదర్శంతో, శ్రీ కృష్ణుని గీతా బోధనతో మన సనాతన ధర్మ పరిరక్షణకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సేవికా సమితి కార్య వర్గ శ్రీమతి మంజుల వాణి మాట్లాడుతూ ప్రతీ ఇంటిలో ఉన్న మహిళా మణి ఆడబిడ్డగా గరిటె పట్టి కుటుంబాన్ని నడపడమే కాకుండా అవసరమైతే గాండీవం పట్టి దేశ రక్షణ కోసం ఆదిపరాశక్తిగా ఎదగాలని సూచించారు. అనంతరం శ్రీ శ్రీ జగజ్జనని జగదాంబాదేవి, శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ పీఠాధిపతి కిషన్ మహారాజ్ మాట్లాడుతూ మన హిందూ ధర్మంలో ఎక్కడా కులం అనే ప్రస్థావన లేకుండా హిందూ గళమే బలంగా ధర్మ సంస్థాపనకు ముందుకు కదలాలని, మన హిందూ ధర్మంలో ఆలయాల్లో ఉన్న దేవుళ్లు, గ్రామ నడి బొడ్డున ఉన్న గ్రామ దేవతలు అందరి ఆశీస్సులతో మనమంతా విడిగా ఉండి హిందువులమని చెప్పుకోకుండా కలివిడిగా ఈ విశ్వ మానవాళికి ప్రియ బంధువులుగా జీవిద్దామని పిలుపునిచ్చారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన హనుమాన్ మాల ధారులు హనుమాన్ చాలీసా పారాయణంతో మల్లూరు గ్రామ పరిసరాలను హోరెత్తించగా సభా ప్రాంగణంలో సభికుల జై శ్రీరామ్ నినాదాలు మిన్నంటాయి. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలనుండి విచ్చేసిన చిన్నారులు భక్తి గీతాలకు చేసిన నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. చివరగా కమిటీ ఆధ్వర్యంలో విచ్చేసిన అతిథులను కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. కమిటీ కన్వీనర్ పూజారి శ్రీనివాస్, కార్య నిర్వాహకులు వెంకట్, ఉపాధ్యక్షులు హరీష్, నారాయణ, యర్రంకని ఆనందం, మంచర్ల మనేష్ తదితరులు, మండలంలోని వివిధ గ్రామాల నుండి విచ్చేసిన హిందూ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జాక్ కన్వీనర్ గా గుర్రపు శ్రీధర్

- **పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**



**డి డి 9 వార్త, ములుగు :**

జిల్లా జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ గా గుర్రపు శ్రీధర్ ఎన్నికయ్యారు. సోమవారం జిల్లా కేంద్రంలో పలు సంఘాలకు అతీతంగా పాత్రికేయులు సమావేశం నిర్వహించి కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా జినుకల ప్రభాకర్ రావు, కో కన్వీనర్లుగా పోలోజు రామ్మూర్తి, ఎనగందుల కొమురయ్య, మాట్ల సంపత్, సలహాదారులుగా బోయినపల్లి శ్రీధర్ రావు, జాలిగం శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ శ్రీధర్ మాట్లాడుతూ జిల్లాలో పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ముందుండి కృషి చేస్తానని, ముఖ్యంగా ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రిడేషన్ ఇప్పించడమే కాకుండా అర్హులైన వారందరికీ ఇండ్ల స్థలాలతో పాటు ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేసుకునే విధంగా సంబంధిత అధికారులతో చర్చించడం జరుగుతుందని అన్నారు. పాత్రికేయులు యూనియన్లకు అతీతంగా ప్రతి ఒక్కరు కమిటీలో చేరి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. రానున్న రోజులలో పూర్తిస్థాయి కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని వివరించారు. కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పాత్రికేయులు బేతి సతీష్, చుంచు రమేష్, సంఘ రంజిత్, చల్ల గురుకుల రాజు, ఎనగందుల శంకర్, కేతిరి బిక్షపతి, గట్టు ప్రశాంత్, గజ్జి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో వరుస చోరీలు కలకలం

- **తాళాలు వేసిన ఇళ్లే టార్గెట్-ఇత్తడి సామాన్లు, గ్యాస్ సిలిండర్లు లక్ష్యంగా దొంగలు**
- **పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని డిమాండ్**
- **డివిజన్ ను టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి వన్ టౌన్ లో కలపాలి**
- **సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 27 (డిడి9 వార్త):**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరవ డివిజన్ జనగామలో ఇటీవల దొంగతనాలు పెరిగిపోతున్నాయని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు.

గత కొన్ని రోజులుగా తాళాలు వేసిన ఇళ్లలోకి చొరబడి విలువైన వస్తువులను దొంగలు అపహరిస్తున్నారని, ముఖ్యంగా ఇత్తడి సామానులు, గ్యాస్ సిలిండర్లు లక్ష్యంగా మారుతున్నాయని తెలిపారు. ఇప్పటివరకు నాలుగు ఇళ్లలో చోరీలు జరిగాయని, బాధితులు టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ దొంగల ఆచూకీ ఇంకా లభించలేదని పేర్కొన్నారు.

జనగామ డివిజన్ పోలీస్ స్టేషన్‌కు దూరంగా ఉండటంతో దొంగలు ఈ ప్రాంతాన్ని టార్గెట్ చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. డివిజన్‌లో ఉన్న సీసీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయో లేదో తనిఖీ చేసి, అవసరమైన చోట కొత్త కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే పోలీస్ పెట్రోలింగ్‌ను పెంచి దొంగతనాలను అరికట్టాలని కోరారు.

అదేవిధంగా జనగామ డివిజన్‌ను టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి నుంచి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి మార్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.







## పరిశుభ్రతపై మేయర్ ఫోకస్...
# 48వ డివిజన్‌లో విస్తృత పర్యటన

- చెత్త వేస్తే జరిమానా – సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 27 (డిడి9 వార్త):**

రామగుండం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఇంటా అవగాహన కల్పించాలని మహిళా సంఘాల సభ్యులు, మెప్మా ఆర్‌పీలను మేయర్ మహంకాళి స్వామి కోరారు. సోమవారం 48వ డివిజన్ పరిధిలోని చంద్రబాబు కాలనీ, కేసీఆర్ కాలనీ, సాయి నగర్ తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ రేణుకుంట్ల నిర్మల తిరుపతి తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.... నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ఎంఎల్‌ఏ రాజ్ ఠాకూర్, మున్సిపల్ పాలకవర్గం చేస్తున్న ప్రయత్నాలకు ప్రజలు సహకరించాలని సూచించారు. కాలువలు, రోడ్లపై చెత్త వేయడం వల్ల అపరిశుభ్రత తో పాటు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని హెచ్చరించారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేస్తే రూ.500 జరిమానా విధిస్తామని, పునరావృతమైతే మున్సిపల్ సేవలు నిలిపివేస్తామని స్పష్టం చేశారు. ఖాళీ స్థలాలను యజమానులు శుభ్రంగా ఉంచుకోవాలని, పొదలు పెరగడం లేదా నీరు నిల్వ ఉండడం జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా అడ్డంగా పెరిగిన చెట్లు, పొదలను



జేసీబీతో తొలగించి, కొన్ని చోట్ల ఆక్రమణలను కూడా కూల్చివేశారు. రోడ్లపై అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను నరికివేసి మార్గాలను విస్తరించారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ సులభంగా వెళ్లేలా రోడ్లు విస్తృతంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. మేయర్ స్వయంగా శుభ్రత కార్యక్రమాల్లో పాల్గొని సిబ్బందిని ప్రోత్సహించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, సానిటేషన్ సిబ్బంది, మెప్మా ఆర్‌పీలు, స్వచ్ఛ భారత్ మిషన్ ఎకో వారియర్స్ బృందం, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# అల్లూరు సెక్టర్‌లో చిన్నారుల వేడుకలు సందడి

- అక్షరాభ్యాసం, అన్యువల్ డే- కార్పొరేటర్ల సమక్షంలో ఘనంగా నిర్వహణ

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 27 (డిడి9 వార్త):**

రామగుండం ప్రాజెక్టు పరిధిలోని అల్లూరు సెక్టర్‌లో పిల్లల కోసం అక్షరాభ్యాసం కార్యక్రమం తో పాటు ఈసీజీ డే అన్యువల్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్లు శంకర్ నాయక్, దోనపల్లి చక్రవాణి హాజరై చిన్నారులను అభినందించారు. కార్యక్రమంలో టీచర్లు స్వప్న, సునీత, అన్నపూర్ణ తదితరులు పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.

పిల్లలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకోగా, తల్లి దండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

# మేయర్ మహంకాళి స్వామిని కలిసిన ఫ్రెండ్స్ ఫౌండేషన్ నిర్వాహకులు

- రౌతు గణేష్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వక భేటీ
- సేవా కార్యక్రమాలు అభినందనీయమన్న మేయర్

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 27 (డిడి9 వార్త):**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామిని ఈరోజు ఫ్రెండ్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు రౌతు గణేష్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. మేయర్‌గా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ... ఫ్రెండ్స్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా తమ మద్దతు కొనసాగుతుం



దని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మీస వికాస్, మార్క ఆశ్రిత్ గౌడ్, కోలేటి విశాల్, రిషిక్ తదితరులు పాల్గొన్నారు.



# ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రెపరెపలాడిన గులాబీ జెండా..

- కేసీఆర్ నాయకత్వానికి మద్దతుగా నాయకుల నినాదాలు
- రైతు సమస్యలపై గళమెత్తిన బిఆర్ఎస్ నేతలు
- బోనకల్లు అభివృద్ధికి కట్టుబాటు
- మాజీ జెడ్పిటిసి బానోతు కొండ

**బోనకల్లు,ఏప్రిల్ 27,(డిడి9 వార్త):**

బోనకల్లు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి,కేసీఆర్ నాయకత్వానికి మద్దతుగా కార్యకర్తలు నినాదాలు చేశారు.మండల కేంద్రం గులాబీ రంగులో ముస్తాబై పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ సందర్భంగా వైస్ సర్పంచ్ బానోతు కొండ మాట్లాడుతూ ప్రజల నమ్మకమే పార్టీ బలమని,ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.బోనకల్లు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.

రైతు సమస్యలపై స్పందిస్తూ,ప్రభుత్వం వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఎకరాకు 4050 బస్తాల దిగుబడి వస్తున్న నేపథ్యంలో రైతుల వద్ద ఉన్న ప్రతి గింజను మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు జి. సుధాకర్ రావు, కార్యదర్శి తెల్లూరి రమేష్,వార్డు సభ్యులు మీరా షేక్,మరీదు శేషు,అంతోటి శ్రీను పాల్గొన్నారు.అలాగే పుల్లారావు,సైదా నాయక్,మురళి, అంతోటి నాగ కృష్ణ,షేక్ బజ్జీ,జె.శివ,విజయ్ నారాపోగు (టైగర్),అంతోటి రవిప్రసాద్,అంతోటి గోపీనాథ్,ఏటూరి అచ్యుత్,పవన్ తదితర నాయకులు,పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

జై తెలంగాణ,జై కేసీఆర్ నినాదాలతో కార్యక్రమం ముగిసింది.

## ఉన్న ఊరు కన్నా తల్లిలాంటిది”
# లక్ష్మీనారాయణపురంలో నూతన బస్ స్టాండ్ ప్రారంభం

**పాలకుర్తి ఏప్రిల్ 27(డిడి 9 వార్త)**

పాలకుర్తి మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామంలో గ్రామ ఉపసర్పంచ్ పొడిశె అశోక్ తన తల్లి పొడిశె సోమ నర్సమ్మ పేరు మీద నిర్మించిన నూతన బస్ స్టాండ్‌ను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ నేటి సమాజంలో కొందరు నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం మాత్రమే పని చేస్తున్నారని కానీ ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేస్తేనే మంచి పేరు చిరస్థాయిగా నిలుస్తుందని అన్నారు లక్ష్మీనారాయణపురం గ్రామంలో



బస్ స్టాండ్ లేక ప్రజలు ఎండలో వానలో ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గుర్తించిన ఉపసర్పంచ్ పొడిశె అశోక్ తన తల్లి పేరు మీద బస్ స్టాండ్ నిర్మించడం అభినందనీయమని కొనియాడారు ఈ బస్ స్టాండ్ ఏర్పాటుతో గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని, ముఖ్యంగా విద్యార్థులు మరియు ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తన తల్లి పేరుతో సేవా కార్యక్రమాలు చేయడం అనేది కేవలం వ్యక్తిగత భావోద్వేగం మాత్రమే కాకుండా సమాజానికి ఉపయోగపడే గొప్ప ఆలోచన అని అన్నారు ఇలాంటి కార్యక్రమాలు ఇతరులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు ప్రజాసేవే పరమోన్నత ధర్మమని తల్లి పేరు మీద చేపట్టిన సేవా కార్యక్రమాలు సమాజంలో మంచి పేరు తెచ్చిపెడతాయని భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు

DD9 Vaartha
మంగళవారం
28-04-2026

## ఏఐటీయూసీ ఆర్జీ1 జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి

- **ఏప్రిల్ 29న భాస్కర్ రావు భవన్‌లో నిర్వహణ – పెద్ద ఎత్తున హాజరు కావాలని విజ్ఞప్తి**



**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 27 (డిడి9 వార్త):**
సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆర్జీ1 బ్రాంచి జనరల్ బాడీ సమావేశం ఈ నెల 29న సాయంత్రం 5 గంటలకు గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో నిర్వహించనున్నట్లు బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను తెలిపారు.

ఈ సమావేశానికి ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి హాజరై సింగరేణిలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలపై మాట్లాడనున్నట్లు పేర్కొన్నారు.

అందువల్ల ఆర్జీ1 బ్రాంచి డెలిగేట్లు, ఆఫీస్ బేరర్లు, పిట్ కార్యదర్శులు, మైన్స్ మరియు సేఫ్టీ కమిటీ సభ్యులు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## హన్మకొండ రజక సమితి జిల్లా అధ్యక్షుడిగా డా. బండి సదానందం నియామకం

**జనగామ ఏప్రిల్ 27(డిడి 9 వార్త) బ్యూరో**
తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి హన్మకొండ జిల్లా అధ్యక్షుడిగా డా. బండి సదానందం నియమితులయ్యారు. జనగామలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో అధ్యక్షుడు గోపి రజక, ప్రధాన కార్యదర్శి కొలిపాక లక్ష్మణ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.

ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ రజకుల సంక్షేమానికి కృషి చేస్తానని, సంఘ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అఘాయిత్యం

- **నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష**
- **రాజేంద్రనగర్ పోక్సో కోర్టు చారిత్రక తీర్పు**
- **బాధితురాలికి రూ.3 లక్షల పరిహారం చెల్లించాలని ఉత్తర్వులు జారీ**



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 27 డిడి 9 వార్త**
మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడికి రాజేంద్రనగర్ ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ సోమవారం చారిత్రక తీర్పు వెలువరించింది. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2019లో నమోదైన కేసులో రాజేంద్రనగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ షాద్‌నగర్ అరుణ్ అలియాస్ (నాని)ని దోషిగా తేల్చిన న్యాయస్థానం.జైలు శిక్షతో పాటు 8,000 రూపాయల జరిమానా విధించింది. అదేవిధంగా బాధితురాలికి 3 లక్షల రూపాయల పరిహారం మంజూరు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది.

అప్పటి ఏసీపీ కె.అశోక్ చక్రవర్తి నేతృత్వంలో పోలీసులు పక్కా ఆధారాలు సేకరించగా,పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.వెంకటేశ్వర్ రెడ్డి కోర్టులో నేరాన్ని నిరూపించారు.ఈ సందర్భంగా నిందితుడికి శిక్ష పడేలా నిరంతరం కృషి చేసిన దర్యాప్తు అధికారులు,ప్రజా అభియోజకులు,పోలీస్ సిబ్బందిని అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ కె.నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. మహిళలు ,బాలలపై జరిగే నేరాల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, బాధితులకు న్యాయం జరిగే వరకు పోలీసులు నిరంతరం కట్టుబడి పనిచేస్తారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## తబిత ఆశ్రమంలో ఎన్. రామచంద్రరావు జన్మదిన వేడుకలు జరిపిన బీజేపీ నాయకులు

- **చిన్నారులతో కేక్ కటింగ్ – అన్నదానం కార్యక్రమం**
- **ఆశ్రమానికి బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ**




**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 27 (డిడి9 వార్త):**
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు జన్మదినాన్ని పురస్కరించుకుని రామగుండంలో స్థానిక తబిత ఆశ్రమంలో సేవా కార్యక్రమాలతో ఘనంగా జరుపుకున్నారు. బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆశ్రమంలోని చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి, అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. పిల్లల అవసరాలను దృష్టిలో ఉంచుకుని బియ్యం మరియు ఇతర నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.

సంధ్యారాణి మాట్లాడుతూ... సమాజంలోని నిరుపేదలు, అనాధ పిల్లల పట్ల సేవాభావంతో ముందుకు రావడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బీజేపీ ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు.

ఎన్. రామచంద్రరావు పార్టీ అభివృద్ధి, సంస్థాగత బలోపేతంలో కీలక పాత్ర పోషించారని, ప్రజా సమస్యలపై చురుకైన స్పందనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఆశ్రమ నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## సింగరేణి భూమిలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

- **గంగానగర్‌లో వెలసిన అక్రమ కట్టడాలపై అధికారుల దాడి**
- **విలువైన భూమి తిరిగి స్వాధీనం**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 27 (డిడి9 వార్త):**
ఆర్జీ1 పరిధిలోని గంగానగర్‌లో సింగరేణి సంస్థకు చెందిన విలువైన స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను అధికారులు విజయవంతంగా తొలగించారు. స్థానికంగా నాక్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ముందు ఉన్న ఖాళీ స్థలాన్ని లింగంపల్లి రాజశేఖర్, దుర్గం స్రవంతి అనే వ్యక్తులు అనధికారికంగా ఆక్రమించి తడకల పందిరి నిర్మించినట్లు గుర్తించారు. ఈ విషయం అధికారుల దృష్టికి రావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ జరిపి ఆక్రమణ తొలగింపుకు చర్యలు తీసుకున్నారు. శనివారం సాయంత్రం 4:30 గంటల సమయంలో 1టౌన్ పోలీసుల సహకారంతో జేసీబీ యంత్రాల ద్వారా ఆక్రమిత కట్టడాన్ని కూల్చివేసి స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో 1టౌన్ పోలీసు సిబ్బంది, సింగరేణి ఎవిక్షన్ అండ్ డిమోలిషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సింగరేణి సంస్థకు చెందిన భూములను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## దేవరుప్పలలో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పాలకుర్తి ఏప్రిల్ 27(డిడి 9 వార్త)**
పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని పార్టీ జెండాను ఎగురవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రారంభం నుండి తెలంగాణ సాధన దిశగా అనేక సవాళ్లను ఎదుర్కొని బలమైన రాజకీయ శక్తిగా ఎదిగిందన్నారు రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల కొనసాగింపుకు బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు పార్టీ స్థాపన నుండి తెలంగాణ రాష్ట్ర సాధన వరకు జరిగిన పోరాటాన్ని స్మరించుకుంటూ నాయకులు మాట్లాడారు బిఆర్ఎస్ పార్టీ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో కీలక పాత్ర పోషించిందని, రాష్ట్ర అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల అమలులో ముందంజలో నిలిచిందని పేర్కొన్నారు అలాగే భవిష్యత్తులో కూడా ప్రజల కోసం పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో పల్లా సుందర్ రాంరెడ్డి, బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు







# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి: జారే ఆదినారాయణ...

**అశ్వరావుపేట:ఏప్రిల్ 27( డిడి 9 వార్త)**

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అశ్వరావుపేట ఎమ్మెల్యే శ్రీ జారే ఆదినారాయణ మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సేంద్రీయ వ్యవసాయం, సిఫారసు చేసిన మేరకు ఎరువుల యాజమాన్యం, పంట మార్పిడి, సాగునీటి ఆదా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రైతులను కోరారు.

ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. జై హేమంత్ కుమార్ మాట్లాడుతూ రైతు సోదరులు ఈ ఆరు ముఖ్య అంశాలపై దృష్టి సారించి, రాబోయే వానాకాల పంట సాగుకు సమాయత్తం కావాలని సూచించారు. డా. నాగాంజలి సేంద్రియ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించగా, డా. కృష్ణతేజ మార్కెట్లో గిరాకీ ఉన్న పంటలను సాగు చేయడం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. డా. రాంప్రసాద్ పంట సాగు మరియు సుస్థిర వ్యవసాయంలో భూసార పరీక్ష ప్రాముఖ్యత గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ పి. రవికుమార్, ఆత్మ చైర్మన్ ఎస్. వీరభద్రరావు, ఎంపీడీవో అప్పారావు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, తిరుమలకుంట సర్పంచ్, జిల్లా టెలికాం కమిటీ సభ్యులు పి. రామలక్ష్మయ్య, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ స్వప్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగు, బాపిరెడ్డి, ఉద్యాన విస్తరణాధికారి ఈశ్వర్, ఆయిల్ పామ్ ఆఫీసర్ యశస్వి, ఆయిల్ పామ్ మానిటరింగ్ ఆఫీసర్ చందు.శివప్రసాద్, శ్రీనివాస్, విస్తరణాధికారి నార్లపాటి. రవీంద్ర, రెడ్డిగూడెం సర్పంచ్ యు. వెంకటరమణ, రెడ్డిగూడెం వైస్ ప్రెసిడెంట్ పి. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అలాగే 240 మంది రైతు సోదర సోదరీమణులు, వివిధ శాఖల ఉన్నతఅధికారులు, పార్టీ నాయకులు, మరియు కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జనాభా లెక్కలు, స్వచ్ఛ సర్వేక్షణ్ పై వేగం పెంచాలి

- **మెప్మా ఆర్పీలకు అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ ఆదేశాలు**



**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 27 (డిడి9 వార్త):**

రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో జనాభా లెక్కల స్వీయ గణన, స్వచ్ఛ సర్వేక్షణ్ పౌర స్పందన నమోదు, ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పనులను సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ జె. అరుణశ్రీ మెప్మా ఆర్పీలకు ఆదేశించారు.

సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో మెప్మా సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఇంటింటికీ తిరుగుతూ ఈ మూడు ప్రక్రియలను ఒకేసారి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

స్వీయ గణన ద్వారా జనాభా లెక్కల్లో తమ వివరాలను నమోదు చేసుకోవడంతో పాటు ఇతరులను కూడా ప్రోత్సహించాలని తెలిపారు. రామగుండం నగరం స్వచ్ఛ సర్వేక్షణ్లో మంచి స్థానం సాధించేందుకు ఎక్కువ మంది పౌరులు ఆన్లైన్లో తమ స్పందన నమోదు చేసేలా అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ఓటరు జాబితాలో మరణించిన లేదా శాశ్వతంగా మారిన వారి పేర్లను తొలగించి, అర్హులైన పౌరుల పేర్లు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మెప్మా ఆర్పీలను ఆదేశించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ సెక్రటరీ మహేశ్వర్ రెడ్డి, మెప్మా టీఎంసీ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ల రవాణాకు వాహనాలు సిద్ధం

- **ములుగు ఎస్. ఈ వెల్లడి**

**డీ డీ 9 వార్త, ములుగు :**

రైతులకు మెరుగైన నాణ్యమైన సేవలందించేందుకు డిపార్టుమెంట్ ట్రాన్స్‌ఫార్మర్ వాహనాలు అందుబాటులో : ఎస్ఈ వెల్లడి

రైతులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ డిపార్టుమెంట్ ట్రాన్స్‌ఫార్మర్ వాహనాలను అందుబాటులో ఉంచినట్లు ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో డిపార్ట్మెంట్ వాహనాలు 5 ఏర్పాటు చేశామని ,ఇందులో ప్రతి వాహనానికి జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేశామని తద్వారా ప్రతి వాహనంను మానిటర్ చేస్తూ త్వరిత గతిన రైతులకు అసౌకర్యం కలగకుండా సత్వర చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి డివిజన్ , సబ్ డివిజన్ పరిధిలో డిపార్టుమెంట్ ట్రాన్స్‌ఫార్మర్ వాహనాలు అందుబాటులో ఉంచామని ట్రాన్స్ఫార్మర్ ఒక వేళా కాలిపోయిన వెంటనే సంబంధిత అధికారికి తెలియజేస్తే డిపార్టుమెంట్ వాహనం ద్వారానే తరలింపు 100% చేపడుతున్నామని వివరించారు . వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా అత్యంత ప్రాధాన్యమని, రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా వెంటనే సేవలు అందించేందుకు ఈ ప్రత్యేక డిపార్ట్మెంట్ ట్రాన్స్‌ఫార్మర్ వాహనాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతిన్న సందర్భాల్లో ఆలస్యం లేకుండా వెంటనే మరమ్మత్తులు చేయడం లేదా ప్రత్యామ్నాయ ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చడం కోసం ఈ వాహనాలు ఎంతగానో దోహదపడుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ సీజన్ సమయంలో రైతులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగించేందుకు ఇది ఎంతోగానో ఉపయోగకరమని వివరించారు. సర్కిల్ పరిధిలో ఎక్కడైనా ట్రాన్స్‌ఫార్మర్ సమస్య తలెత్తిన వెంటనే ఈ వాహనాల ద్వారా స్పందించి, సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. దీనివల్ల రైతులకు సమయానికి అందచేస్తున్నామని తద్వారా మెరుగైన సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రైతులు విద్యుత్ సంబంధిత సమస్యలు ఎదురైన వెంటనే సమీప విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ స్వయంగా ట్రాన్స్‌ఫార్మర్ , విద్యుత్ పరికరాలను తాకరాదని సూచించారు. ఎటువంటి ట్రాన్స్ఫార్మర్ సమస్యలు తలెత్తిన వెంటనే 1912 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే తక్షణమే స్పందించి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తారని తెలిపారు . రైతులకు మెరుగైన సేవలు అందించడం ఎన్పీడీసీఎల్ ప్రధాన లక్ష్యమని, ప్రతి ఉద్యోగి బాధ్యతతో పనిచేసి రైతులఆదరణ చూరగొనాలని సూపరింటెండింగ్ ఇంజనీర్ పిలుపునిచ్చారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

- **ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరంలాంటిది**
- **పాలడుగు వెంకటకృష్ణ**

**గోవిందరావుపేట, ఏప్రిల్ 27 ( డి డి 9 వార్త )**

మండలంలోని గాంధీనగర్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం గ్రామ సర్పంచ్ బానోత్ నిర్మల వెంకన్న ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై చెక్కులను లబ్ధిదారులకు అంద చేశారు.

ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరంలాంటిదని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో ఈ ఆర్థిక సహాయం కుటుంబాలకు పెద్ద ఊరట కలిగిస్తుందని తెలిపారు. ప్రతి అర్హుడు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గ్రామ సర్పంచ్ బానోత్ నిర్మల వెంకన్న మాట్లాడుతూ, పేదల సంక్షేమమే తమ లక్ష్యమని, ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని నిజమైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తున్నామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో గాంధీనగర్ గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1,20,000 చొప్పున చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లపు మహేష్, వార్డు సభ్యులు తేజావత్ హుని, కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ బాలు, భూక్య శ్రీను, బానోత్ లక్ష్మి, లావుడియా, బాలు, భూక్య బిచ్చ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బి ఆర్ ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

- **గులాబీ జెండా ఎగరవేసిన మండల కన్వీనర్ కణితి రాముడు**



**ఏప్రిల్ 27 డిడి 9 వార్త దుమ్ముగూడెం**

దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ నందు పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుక సందర్భంగా పార్టీ మండల కన్వీనర్ కణితి రాముడు గులాబీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాముడు మాట్లాడుతూ అడుగడుగునా అభివృద్ధిలో అనచబడిన తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేక రాష్ట్రమే పరిష్కారం అని భావించిన కెసిఆర్ 2001 ఏప్రిల్ 27వ తేదీన తెలంగాణ రాష్ట్ర సమితి అనే పేరు తోటి రాష్ట్ర సాధన కొరకు ఉద్యమ పార్టీని స్థాపించి తెలంగాణ ప్రాంతంలో అణచబడిన సబ్బండ వర్గాలు అయిన విద్యార్థి ఉద్యోగ కార్మిక కర్షకులను ఐక్యం చేసి రాష్ట్ర సాధన కొరకు నడుము కట్టుకొని పోరాడిన మహనీయుడు కేసీఆర్ అని తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి అమరణ నిరాహార దీక్ష చేసి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని దేశంలోని మెజారిటీ పార్టీల మద్దతును కూడగట్టి పార్లమెంటును స్తంభింపజేసి రాష్ట్రాన్ని సాధించిన గణిత బిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండాఅని అన్నారు. పార్టీ వేడుకలు తెలంగాణలోని ప్రతి పల్లెల్లో ఒక పండుగలా జరుపుకోవడం యావత్ తెలంగాణకె గర్వకారణం అని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ ఉపాధ్యక్షులు తునికి కామేశ్వరరావు సోషల్ మీడియా అధ్యక్షులు దామర్ల శ్రీనివాసరావు తంతరపల్లి వెంకటేశ్వరరావు సర్పంచ్ మడకం జోగ్గయ్య యూత్ నాయకులు భాగ్య కృష్ణ జిలకర గంగరాజు మాజీ ఎంపిటిసి మడకం రామారావు PACE మాజీ డైరెక్టర్ పిసోడి వెంకటేష్ జంగిటి రాము పోచం రాజేష్ మడకం భూపతిరావు పుడకలపల్లి శ్రీను వర్ష పగడయ్య తదితరులు పాల్గొన్నారు



## రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి..

- **సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ స్వామి**

**డీ డీ 9 వార్త, ములుగు :**

వెంకటాపూర్ రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ స్వామి అన్నారు. మండల కేంద్రంలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ధాన్యంలో తేమశాతం ప్రభుత్వ నిబంధనల ప్రకారం 17% లోపు ఉండేలా, తాలు,మట్టి లేకుండా ఆరబెట్టి తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ జిరాక్స్ ,రైతు వివరాలు బ్యాంక్ అకౌంట్ ఇస్తే డబ్బులు నేరుగా ఖాతాల్లోకి 48 నుండి 72 గంటల్లో జమవుతాయి అన్నారు. దళారులను నమ్మి మోసపోకుండాప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మంచి ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చల్ల రాజు, సీఈవో శంకరయ్య, ఏఈఓ నవీన్, జంగిలి రవి, సాంబయ్య, పిఏసిఎస్ సిబ్బంది శ్రీకాంత్, రమేష్, లింగయ్య, కోటయ్య, హమాలీలు, రైతులు తదితరులున్నారు.



## రఘునాథపల్లిలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

**జనగామ ఏప్రిల్ 27(డిడి 9వార్త ) బ్యూరో**

రఘునాతపల్లి మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మండల యూత్ అధ్యక్షుడు దుబ్బాక హరీష్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మండల కోఆర్డినేటర్ ముసిపట్ల విజయ్ హాజరై గులాబీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవానికి బీఆర్ఎస్ పార్టీ ప్రతీకగా నిలిచిందని, ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పూజిత, సౌమ్యల పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

**మణుగూరు. ఏప్రిల్ 27 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలం, రామానుజవరం గ్రామానికి చెందిన మచ్చ ముత్తయ్య వెంకటరమణ గార్ల కుమార్తెలు పూజిత, సౌమ్యల పుష్పాలంకరణ వేడుకలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాలికలకు ఆశీస్సులు అందజేసి, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, గుండగాని నాగేశ్వరావు, తమ్మిశెట్టి సాంబ, సీతయ్య, గాదె కేశవరెడ్డి, కోమటి రెడ్డి, గొల్లపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.








## కె సి ఆర్ పాలనలోనే సింగరేణి సంస్థ ప్రగతి

- **త్యాగాల పునాదులపై ఏర్పడిన బిఆర్ఎస్ పార్టీ అనేక ఘట్టాలకు ప్రజలే నిర్మాతలు..**
- **జెండా ఆవిష్కరించిన ఏరియా టి బి జి కె ఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి.**

**మణుగూరు. ఏప్రిల్ 27 (డి డి 9వార్త)**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి ప్రత్యేక చొరవ, వారి దిశానిర్దేశంలో.. సింగరేణి సంస్థ అద్భుతమైన ప్రగతి సాధించి కార్మిక సంక్షేమంలో స్వర్ణయుగాన్ని చవిచూసిందని 100 ఏళ్లకు పైగా ఉన్న సింగరేణి చరిత్రలో ఎన్నడూ సాధించని అత్యధిక బోనస్ లు, అత్యధిక అమ్మకాలు, అత్యధిక లాభాలు, కార్మిక సంక్షేమం, కొత్త హక్కులు కేసీఆర్ పాలనలోనే సాధించటం జరిగిందని మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు తెలిపారు. ఏప్రియల్ 27 న భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని పీవీ కాలనీ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంలో గులాబీ జెండాను ఆయన ఆవిష్కరించారు. టి బి జి కె యస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ దిశానిర్దేశం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు పినపాక మాజీ ఎమ్మెల్యే రేగ కాంతరావు సూచన, టి బి జి కె యస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి నేతృత్వంలో జలదృశ్యం నందు ఆవిర్భవించిన బి ఆర్ యస్ పార్టీ 24 వసంతాలు పూర్తి చేసుకొని నేడు 25 వ వసంతంలోకి అడుగు పెట్టిన శుభ సందర్భంగా నాయకులకు,కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు అందరికీ ఆయన హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. త్యాగాల పునాదుల పై ఏర్పడిన బి ఆర్ యస్ పార్టీ అనేక ఘట్టాలకు ప్రజలే నిర్మాతలుగా వ్యవహరించినారని ఆయన తెలిపారు. ఉద్యమంలో 14 సంవత్సరాలు, ప్రభుత్వంగా 10 ఏళ్ల పాలనలో ఉండి ప్రజా శ్రేయస్సే పరమావధిగా పార్టీ పని చేసిందని, ప్రజా నిర్ణయాన్ని శిరసా వహిస్తూ గడచిన రెండేళ్ల నుంచి ఎంతో నిబద్ధత తో ప్రతి పక్ష పాత్రను కూడా నిర్వహిస్తూ ప్రజల ఆదరభిమానాలను చురగొంటుందని ఆయన తెలిపారు. 50 ఏళ్ల కాలంలో పరిష్కారం కానీ అనేక సమస్యలను కేసీఆర్ పాలనలో పరిష్కరించి అపూర్వ ఘట్టానికి తెరలేపినారని ఆయన తెలిపారు. అసాధ్యమని భావించిన తెలంగాణ రాష్ట్రాన్ని గులాబీ జెండాను చేతబూని మొక్కవోని దీక్షతో ఉద్యమించి లక్ష్యాన్ని చేరడమే ఒక మహోన్నత విజయం అని అక్కడితో ఆగిపోకుండా, సాధించిన రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత బి ఆర్ యస్ పార్టీ కేసీఆర్ కు దక్కుతుందని ఈ విజయగాధకు కర్త, కర్మ, క్రియా అన్ని తానై నిలిచిన అసాధారణ నాయకుడు కేసీఆర్ అని ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ పాలనలో, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం గా కొనసాగిన సమయంలో సింగరేణి సంస్థ లో పని చేసే కార్మికులకు అనేక రకాల హక్కులు, సంక్షేమాన్ని సాధించి పెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. జాతీయ కార్మిక సంఘాలు, ఆనాటి కాంగ్రెస్, టి డి పి ప్రభుత్వాలు కలసి కట్టుగా జత కట్టి బొందపెట్టిన తండ్రి కొడుకుల ఉద్యోగాలను కేసీఆర్ పాలనలో కారుణ్య నియామకాలు పేరిట తిరిగి సాధించి సుమారు 18000 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్ర నిరుద్యోగులకు సింగరేణి లో ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం 47 కొత్త నోటిఫికేషన్ లు విడుదల చేసి సుమారు 3000 వేలకు పైగా యువతకు కొత్తగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు సొంత గృహ నిర్మాణానికి కార్మికులకు 10 లక్షల రుణం పై వడ్డీ చెల్లింపు, కార్మిక క్వార్టర్లకు ఉచిత కరెంట్, ఉచిత ఏ సి సౌకర్యం, పది రెట్లు పెంచిన మ్యాచింగ్ గ్రాంట్, ప్రతి ఏటా లాభాల వాటా పెంపు, కార్మికుల పిల్లలు ఉన్నత చదువులు చదువు కోవడానికి ఫీజు చెల్లింపు, బదిలీ వర్కర్ లను జనరల్ మజ్దూర్ గా గుర్తింపు, అంబేద్కర్ జయంతి కి వేతనంతో కూడిన సెలవు,తల్లి దండ్రులకు కార్పొరేట్ వైద్యం,రంజాన్, క్రిస్మస్, సంక్రాంతికి ఆప్షనల్ హాలిడే, మహిళలకు ప్రసూతి సెలవులు పెంపు ఇలా చెబుతూ పోతే ఒకటి కాదు రెండు కాదు 100 కు పైగా కార్మికుల సంక్షేమ పథకాలు కార్మికులు, వారి కుటుంబ సభ్యుల కోసం కేసీఆర్ అందించడం జరిగిందని ఆయన తెలిపారు. కేసీఆర్ పాలనలో సింగరేణి సంస్థ లో కార్మిక సంక్షేమం స్వర్ణ యుగాన్ని చూసిందని, అభివృద్ధిలో అగ్రపదాన నిలిచిందని ఆయన తెలిపారు. అధికారంలోకి రావడానికి అనేక రకాల హామీలిచ్చిన నేటి పాలకులు ఆ వాగ్దానాలను కొనసాగించడంలో అవస్థలు పడుతున్నాయని ఆయన ఆరోపించారు. కార్మిక ఓట్లతో గెలిచి సింగరేణి లో గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలుగా చెలామణి అవుతున్న సంఘాలు చెప్పిన ఏ ఒక్క వాగ్దానం నేటికి నెరవేర్చలేదని కొత్త సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం దేవుడెరుగు, కేసీఆర్ పాలన టి బి జి కె యస్ చొరవ తో సాధించిన హక్కులను కూడా నేడు కొనసాగింపులో చేతకాక చేతులు ఎత్తేస్తున్నారని ఆయన తెలియచేశారు. గెలిచిన కార్మిక సంఘాల అసమర్థ పాలనతో కార్మికులు విసుగెత్తి కేసీఆర్ పాలన, టిబిజికెయస్ తిరిగి మరల అధికారంలోకి రావాలని కార్మికులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. కేసీఆర్ పాలనను తిరిగి తెలంగాణ రాష్ట్రంలో తీసుకు రావడానికి సంఘంలో పని చేసే ప్రతి నాయకుడు, కార్యకర్త మరింత నిబద్ధత తో రెట్టించిన ఉత్సాహం, చెక్కు చెదరని విశ్వాసం తో పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. ఖచ్చితంగా రానున్న రోజులు మనవే అని పార్టీ కోసం, యూనియన్ కోసం కష్టపడుతున్న ప్రతి ఒక్కరికీ ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు గారు చెప్పిన మాటలు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగెల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్, పి కె నాగరాజు, కమటం పరమేష్ కుమార్, బొద్దుల ప్రవీణ్, రాజేందర్, బి. తిరుపతి, సమర్పన్, వినయ్ కుమార్,మేధరి మహేష్, జ్యోతి, మహేశ్వరి, శ్రీదేవి,కూనవరం పంచాయతీ బి ఆర్ యస్ పార్టీ నాయకులు యం డి మూస, కేసీఆర్ నరసింహారావు, యం నాగయ్య, కోన జయ చందర్, శంకర్, బర్ల. సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్‌లో పెట్రోల్ కొరత
## బంకుల వద్ద భారీ రద్దీ, వినియోగదారుల ఆందోళన

**డీ డీ 9 వార్త, ములుగు :**

వరంగల్ జిల్లా వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ నిల్వలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో ఈ రోజు పెట్రోల్ బంకుల వద్ద భారీగా రద్దీ నెలకొంది. వరంగల్ మరియు హనంకొండ ప్రాంతాల్లో ఎక్కడ చూసినా వాహనదారులు పెద్ద ఎత్తున బంకుల వద్దకు చేరుకుని ఇంధనం కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

కొన్ని ఎంపిక చేసిన పెట్రోల్ బంకుల్లో మాత్రమే ఈ రోజు ఇంధనం అందుబాటులో ఉండగా, మిగతా బంకుల్లో సరఫరా పూర్తిగా నిలిచిపోయినట్లు సమాచారం. దీంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.

వినియోగదారుల ఆరోపణల ప్రకారం, రేపటి నుండి పరిస్థితి మరింత దిగజారే అవకాశముందని, కనీసం మరో 5 రోజుల తరువాతే సాధారణ స్థితికి చేరుకుంటుందని అంటున్నారు. సరఫరా లోపం కారణంగా వాహనదారులు ఇబ్బందులు పడుతూ, అవసరానికి మించి



ఇంధనం నిల్వ చేసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు గమనించబడింది.

ప్రభుత్వం మరియు ఆయిల్ కంపెనీలు తక్షణ చర్యలు తీసుకుని ఇంధన సరఫరాను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే రాబోయే రోజుల్లో రవాణా మరియు దినచర్యలు తీవ్రంగా ప్రభావితమయ్యే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# మణుగూరులో చమురు కష్టం
# - బంకుల వద్ద బారులు తీరిన జనం..

- **సరఫరా లోపమా - నిర్వహణలో నిర్లక్ష్యమా..**
- **సమాధానం చెప్పాలని నిలదీస్తున్న ప్రజానీకం.**



**మణుగూరు. ఏప్రిల్ 27 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణంలోని పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ కొరత తీవ్రంగా కనిపిస్తోంది. లో స్టాక్ కారణంగా బంకుల ముందు ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఇతర వాహనాలు గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజలు తమ రోజువారీ పనులకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర అవసరాల కోసం వెళ్లాల్సిన వారికీ ఈ సమస్య పెద్ద తలనొప్పిగా మారింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో, రాష్ట్రంలో ఇంధన కొరత లేదని,కావలసినన్ని నిల్వలు ఉన్నాయని ప్రజలు ఎవరూ భయపడాల్సిన పనిలేదని ఒకపక్క చెబుతున్నా వాస్తవ పరిస్థితుల్లో మాత్రం పరిస్థితి వేరేలా ఉంది.

ఈ ఇంధన కొరతకు అసలు కారణాలు ఏమిటో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, ఆయిల్ కంపెనీల అధికారులు వెంటనే స్పష్టత ఇవ్వాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గత రెండు రోజులుగా మణుగూరు పట్టణంలో ఇంధన కొరత సెగ పుట్టిస్తోంది. పట్టణం లోని రెండు ప్రధాన బంకుల్లో సరఫరా నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిశ్రమలు,గనులు, రవాణా రంగంపై ఆధారపడి జీవించే ఈ ప్రాంతంలో డీసెల్, పెట్రోల్ దొరకకపోవడంతో జనజీవనం స్తంభించిపోయింది. ముఖ్యంగా విధులకు హాజరయ్యే కార్మికులు,ఉద్యోగులు సమయానికి చేరుకోలేక నానా అవస్థలు పడుతున్నారు.అధికారులు తక్షణమే స్పందించి ఇంధన సరఫరాను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు. సరఫరాలో లోపమా? రవాణా సమస్యలా? లేక నిర్వహణలో నిర్లక్ష్యమా? అన్నది ప్రజలకు తెలియజేయాలని వారు కోరుతున్నారు.

ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా ఇంధన కొరత కొనసాగడం చాలా దురదృష్టకరం. వెంటనే తగిన చర్యలు తీసుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులోని అన్ని పెట్రోల్ బంకులకు సరిపడా పెట్రోల్, డీజిల్ అందుబాటులోకి తీసుకురావాలి. ప్రజల కష్టాలను అర్థం చేసుకుని ప్రభుత్వాలు స్పందించాలి. ఇకనైనా బాధ్యతాయుతంగా వ్యవహరించి ఇలాంటి పరిస్థితులు మళ్లీ రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని అన్నారు.

# మణుగూరు మండల వ్యాప్తంగా రెప రెప లాడిన గులాబీ జెండా..

- **ఉత్సాహంగా పాల్గొన్న గులాబీ శ్రేణులు..**
- **భవిష్యత్తు మనదే - బాధ్యతతో పనిచేయాలన్న నాయకులు.**



**మణుగూరు. ఏప్రిల్ 27 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నాడు మణుగూరు మండల కేంద్రం తోపాటు అన్ని పంచాయతీ కేంద్రాలలో గులాబీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై తెలంగాణ, జై కెసిఆర్ అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహంతో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు.మణుగూరు మండల కేంద్రం లోని ప్రధాన రహదారి ప్రక్కన, సీతారామ థియేటర్ ఎదురుగా గల పార్టీ ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. దశాబ్దాల పోరాటాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ పాలనలో ఎన్నో అద్భుతాలు చేశారని,రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి దేశంలోనే అగ్రగామిగా నిలిపారని పేర్కొన్నారు. మిషన్ భగీరథ, రైతు భరోసా,రైతుబంధు,కల్యాణలక్ష్మి, షాది ముబారక్ వంటి ఎన్నో ప్రజలకు అవసరమైన పథకాలను ప్రవేశపెట్టి,తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అండగా నిలిచినటువంటి పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, నేడు 25 వసంతాలు పూర్తి చేసుకుని 26 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి కేసీఆర్ నాయకత్వంలో అందరం ఒకే తాటిపై నడవాలని అన్నారు. రాబోయే భవిష్యత్తు బిఆర్ఎస్ పార్టీదే అని,కార్యకర్తలు, అభిమానులు అందరూ బాధ్యతతో పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు, టౌన్ అధ్యక్షుడు కుంట లక్ష్మణ్, మాజీ జెడ్పీటీసీ పోశం నరసింహారావు, అడపా అప్పారావు, వట్టం రాంబాబు, తాళ్ళపల్లి యాదగిరి గౌడ్, అక్కి నరసింహారావు, ఎడ్ల శ్రీనివాస్, వేల్పుల సురేష్, గువ్వ రాంబాబు, ముత్యం బాబు, ఆవుల నరసింహారావు,ముద్దంగుల కృష్ణ, గోశెట్టి రవి, గుర్రం సృజన్ ఇంకా ముఖ్య నేతలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ అశ్వారావుపేట నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ...

- **గులాబీ మయం అయినా అశ్వరావుపేట రింగ్ రోడ్ సెంటర్.**
- **పార్టీ కార్యకర్తలతో కోలాహలం గా కేక్ కటింగ్, జండా ఆవిష్కరణలు.**

**అశ్వారావుపేట:ఏప్రిల్ 27 (డిడి9 వార్త)**

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ అధ్యక్షులు KCR గారు , వర్కింగ్ ప్రెసిడెంట్ KTR గారు, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు అశ్వారావుపేట టౌన్ & మండల పరిధిలో జరిగిన జెండా ఆవిష్కరణ , కేక్ కటింగ్ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ పాల్గొని నాయకులకు , కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కలిసి కట్టుగా పార్టీ కోసం కష్ట పడి కెసిఆర్ గారిని ముఖ్యమంత్రిగా చేసుకుందాం. అని, పార్టీ కోసం నిరంతరం కష్ట పడుతున్న వారిని గుర్తించి నూతన కమిటీల్లో స్థానం కల్పించుకుందాం అని, పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రెసిడెంట్ జుజ్జూరి వెంకన్నబాబు, టౌన్ ప్రెసిడెంట్



సత్యవరపు సంపూర్ణ, జిల్లా అధికార ప్రతినిధి us ప్రకాష్ , కాసాని .పద్మ చంద్రమోహన్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ ఉదయ జ్యోతి కౌన్సిలర్లు, యువ నాయకులు మోటూరి మోహన్ , తూంపాటి రమేష్, నవీన్ ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, మరియు బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ప్రెసిడెంట్లు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ ములుగు జిల్లాలో లేదు

- **ఎవరైన కమిటీ వేసుకుంటే టిడబ్ల్యూజెఎఫ్ యూనియన్ కు సంబంధం లేదు**
- **తెలంగాణ వర్కింగ్ జర్నలిట్స్ ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యులు పిట్టల మధుసూదన్**



**ములుగు,ఏప్రిల్ 27,**

జిల్లా జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ ములుగు జిల్లాలో లేదనీ,ఎవరైన వ్యక్తి గతంగా కమిటీ వేసుకుంటే టిడబ్ల్యూజెఎఫ్ యూనియన్ కు సంబంధం లేదనీ తెలంగాణ వర్కింగ్ జర్నలిట్స్ ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యులు పిట్టల మధుసూదన్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ కొంత మంది జర్నలిస్ట్ యూనియన్లకు సంబంధం లేకుండా, తెలియకుండానే వ్యక్తిగత ప్రయోజనాల కోసం జిల్లా జర్నలిస్టు జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసుకున్నట్లు తెస్తున్నదనీ దానిని టిడబ్ల్యూ జె ఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. జర్నలిస్టుల సమస్యల కోసం టిడబ్ల్యూజేఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని, ఇప్పటికీ అనేక పోరాటాలు చేసి రాష్ట్రంలోనే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తుందని తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పై పోరాటం చేసేందుకు టిడబ్ల్యూజేఎఫ్ ఎప్పుడూ ముందు వరసలో నిలుస్తుందని అన్నారు. జిల్లాలో జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ అవసరం అనుకుంటే అన్ని యూనియన్ల తో సంప్రదించి కమిటీ ఏర్పాటు చేసుకోవాలి, కానీ కొంతమంది వ్యక్తిగతంగా కమిటీని వేసుకొని అన్ని సంఘాల యూనిల్ల సహకారంతోనే ఏర్పాటు చేశామని చెప్పడం సరికాదని తెలిపారు.

# యాంటీ డ్రగ్స్ ర్యాలీతో జాగృతి..

- **- మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి..**
- **- వెంకటాపురం ఎస్సై కే తిరుపతిరావు**

**ఏప్రిల్ 27 డిడి9 వార్త వెంకటా-పురం.**

యువత మత్తు పదార్థాలకు ,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు అన్నారు.ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున యాంటీ డ్రగ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..మాదకద్రవ్యాల వల్ల జీవితాలు నాశనమవుతాయని,యువత డ్రగ్స్, మద్యం,జూదం లాంటి చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని తెలిపారు.మద్యం సేవించి,హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపకూడదని అన్నారు.మైనర్ లైన తమ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వద్దని,రోడ్డు భద్రతా నియమాలు ఎవరు అతిక్రమించినా అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో శిక్షణ ఎస్సైలు తిరుపతి రెడ్డి,సాయి కృష్ణ,ఏఎస్ఐలు,పోలీస్ సిబ్బంది,వాహనదారులు,ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నారాయణపూర్ గ్రామంలో ఘనంగా భారత రాష్ట్ర సమితి (BRS) ఆవిర్భావ వేడుకలు

**బచ్చన్నపేట ఏప్రిల్ 27 (డిడి 9వార్త )**

బచ్చన్నపేట మండలం నారాయణపూర్ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. పార్టీ జెండా ఆవిష్కరణతో కార్యక్రమం ప్రారంభమై, నాయకులు పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి లక్ష్యాలను గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మాసపేట మల్లా రెడ్డి, మాజీ సర్పంచ్ కాళ్ళ రవి, ఉపసర్పంచ్ పొన్నె బోయిన క్రాంతికుమార్, వార్డు సభ్యులు హరినాథ్ రెడ్డి, రంగ బాలకృష్ణ, వల్లెపు ఎల్లమ్మ, మాసపేట కనుకమ్మ, యూత్ అధ్యక్షులు ఇండ్ల నాగరాజు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

ఈ వేడుకలు గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.




# తెలంగాణ అస్తిత్వమే లక్ష్యంగా పుట్టిన పార్టీ బిఆర్ఎస్

- 26వ వసంతంలోకి అడుగుపెట్టడం గర్వ కారణం
- బిఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించిన
- పార్టీ సీనియర్ నాయకుడు ఎడ్లకాడి సూర్యం

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 27 డిడి 9 వార్త**

తెలంగాణ అస్తిత్వమే లక్ష్యంగా పుట్టిన పార్టీ బిఆర్ఎస్ అని 26వ వసంతంలోకి అడుగు పెట్టడం గర్వకారణంగా భావిస్తున్నామని ప్రేమవతి పేట్ గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు ఎడ్లకాడి సూర్యం అన్నారు. బిఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గ్రామ ప్రధాన కూడలి వద్ద జెండా ఆవిష్కరించి నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..జన హృదయాల్లో నిలిచిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని,పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించడమే కాకుండా, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రపథాన స్థానంలో నిలిపిన ఘనత తమ పార్టీదేనని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తలే పార్టీకి బలమని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోయిల జీవన్ దాస్, చంద్రశేకర్,గౌతమ్,సురేష్, జనార్దన్,అనిల్,సాయి క్రిష్ణ,గోల్కొండ నాని తదితరులు పాల్గొన్నారు



# రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

- మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 27 డిడి 9 వార్త**

రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ని సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.జోనల్ కార్యాలయంలో ఆయనను కలిసిన బుద్వేల్ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు పెండ్యాల శ్రీధర్,పంబాల జనార్ధన్ ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్చం అందించి ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాజేంద్రనగర్ జోన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి,జోన్ అభివృద్ధికి నూతన కమిషనర్ తన వంతు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని కోరుతూ ఆయనకు విధి నిర్వహణలో విజయం చేకూరాలని శుభాకాంక్షలు తెలియజేశారు. చిత్రంలో రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి కూడా ఉన్నారు.

**నూతన కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ**

జోనల్ అభివృద్ధికి,పౌర సేవల మెరుగుదలకు నిరంతరం అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.జోన్ అభివృద్ధికి ప్రజలు సహకారం అందించాలని ఆయన అన్నారు.

## పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలకై

# సీఎం ఇంటికి ఏఐఎస్ఎఫ్ పాదయాత్ర..

- పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గేట్ వద్ద పోస్టర్ ఆవిష్కరణ.




**మణుగూరు. ఏప్రిల్ 27 (డి డి 9వార్త)**

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం నాడు పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ (అటనమస్ ) కళాశాల గేట్ వద్ద పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి , వరక అజిత్ మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదలలో ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. లక్షలది మంది విద్యార్థులకు రావాల్సిన ఆర్థిక సహాయం , సంవత్సరాల పాటు పెండింగ్‌లో ఉండటం వల్ల వారు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫీజు బకాయిల కారణంగా అనేక కాలేజీలు విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిపివేస్తున్నాయని, దీంతో పై చదువులు, ఉద్యోగ అవకాశాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల విద్యార్థులు చదువుకు దూరమవుతూ డ్రాప్‌అవుట్స్ పెరుగుతున్నాయని పేర్కొన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్య విధానాలపై అసంతృప్తి వ్యక్తం చేసిన విద్యార్థులు మార్పు కోసం ప్రస్తుత ప్రభుత్వాన్ని గద్దెనెక్కించారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే విధానాన్ని కొనసాగించడం బాధాకరమని అజిత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు . ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైతే, గత ప్రభుత్వానికి వచ్చిన పరిస్థితే ఈ ప్రభుత్వానికీ తప్పదని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో, ఏప్రిల్ 28న నారాయణగూడలోని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యాలయం నుండి ముఖ్యమంత్రి నివాసం వరకు భారీ పాదయాత్ర నిర్వహించనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల నుండి విద్యార్థి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, తెలంగాణలో విద్యార్థులకు పోరాటాలేమీ కొత్తకాదని విద్యార్థులు తమ హక్కుల పోరాటానికి సిద్ధం కావాలని అజిత్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా 4 ప్రధాన డిమాండ్లను వారు ప్రకటించారు.

1) పెండింగ్ స్కాలర్షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలి.

2)ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణం చెల్లించాలి

3)విద్యార్థుల సర్టిఫికెట్లను విడుదల చేయాలని కాలేజీలకు ఆదేశాలు ఇవ్వాలి

4)భవిష్యత్తులో కాలయాపన జరగకుండా స్పష్టమైన షెడ్యూల్ ప్రకటించాలి. ఈ కార్యక్రమంలో నాయకులు ఉమా మహేశ్వర రావు నరేందర్ రాకేష్ ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా జనగామలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

**జనగామ ఏప్రిల్ 27(డిడి 9వార్త ) బ్యూరో**

జనగామ జిల్లా పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంగర్వకారణమన్నారు. తెలంగాణ బానిస సంకెళ్లను తెంపి స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని సాధించిన పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. సమైక్య పాలకుల అణచివేత నుంచి విముక్తి కల్పించి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కె. చంద్రశేఖర్ రావు కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ అభివృద్ధి పథంలో నడిపిందని అన్నారు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపిందని తెలిపారు. బీఆర్ఎస్ అంటే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని, గులాబీ జెండా ఆ గౌరవాన్ని ప్రపంచానికి చాటిందని పేర్కొన్నారు.

అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా బీఆర్ఎస్ ఎప్పుడూ ప్రజల పక్షమేనని స్పష్టం చేశారు. తమ పాలనలో పేదలకు సంక్షేమ పథకాలు అందించామని, పెన్షన్ల పెంపు, కళ్యాణ లక్ష్మి, రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలను అమలు చేశామని గుర్తుచేశారు. ఇంటింటికి తాగునీరు, సాగునీటి సౌకర్యాలు కల్పించామని తెలిపారు.

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి మందగించిందని, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

మళ్లీ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా, జనగామ, స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి నియోజకవర్గాల ముఖ్య నాయకులు

# శంషాబాద్‌లో వేసవి క్రీడా సందడి

- విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు వేసవి శిబిరాలు
- వారి ఉజ్వల భవిష్యత్తుకు క్రీడలే సోపానం
- ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్ ఏప్రిల్ 27 డిడి 9 వార్త**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించినప్పుడే శారీరక,మానసిక దృఢత్వం చేకూరుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. సోమవారం శంషాబాద్‌లోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల మైదానంలో శంషాబాద్ జోన్ జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్'ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై అధికారికంగా ప్రారంభించారు. జోనల్ కమిషనర్ చంద్రకళ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా సాగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నేటి పోటీ ప్రపంచంలో పిల్లల సమగ్ర అభివృద్ధికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయn, కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా,మైదానంలో క్రీడలు ఆడటం వల్ల విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ పెరుగుతాయన్నారు. ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఈ వేసవి శిబిరాలు గ్రామీణ పట్టణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి ఒక అద్భుతమైన వేదిక అని

ప్రతి విద్యార్థి తమకు నచ్చిన క్రీడలో శిక్షణ పొంది, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి మన ప్రాంతానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.6 నుండి 16 ఏళ్ల వయస్సు గల బాలబాలికలు ఈ క్రీడా క్యాంప్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వాలీబాల్,క్రికెట్, కరాటే,కబడ్డీ వంటి వివిధ క్రీడల్లో నిష్ణాతులైన కోచ్‌ల ఆధ్వర్యంలో శిక్షణ ప్రారంభమైంది. జోన్ పరిధిలోని విద్యార్థుల కోసం అన్ని మౌలిక సదుపాయాలతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని జోనల్ కమిషనర్ చంద్రకళ కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా బి.ఆర్.ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

ఏప్రిల్ 27 డిడి9 వార్త వెంకటాపురం.



భారత రాష్ట్ర సమి తి పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వెంకటాపురం మండలం వీరభద్రారం గ్రామపంచాయతీలో ఘనంగా నిర్వహించబడ్డాయి. తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు స్థాపించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ వేడుకలు నిర్వహించారు. వెంకటాపురం మండలం బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు గంప రాంబాబు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, నాయకులు మరియు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసాధ్యమని భావించిన తెలంగాణ రాష్ట్రాన్ని సుసాధ్యం చేసేందుకు కేసిఆర్ పార్టీ స్థాపించి, కోట్లాదిమంది ప్రజల ఆశయాలను నెరవేర్చాలని ఆయన కొనియాడారు. మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు, గ్రామ సర్పంచ్ సోలం హోంపతి, మంచర్ల నాగేశ్వరరావు, బట్టనాగేందర్, మాచర్ల నాగరాజు, బుట్ట శ్రీనివాస్, మునిగిళ్ళ హరికృష్ణ, గుమ్మల్ల పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

# బంకుల్లో పెట్రోల్ లేక అవస్థలు పడుతున్న సింగరేణి కార్మికులు..

- **యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించాలి..**
- **మణుగూరు ఏరియా టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి.**




మణుగూరు. ఏప్రిల్ 27 (డి డి 9వార్త)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు సింగరేణి.

కార్మికులకు అత్యంత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కార్మికులతో పాటు అధికారులకు కూడా సింగరేణి స్టోర్ ద్వారా అందించే పెట్రోల్ బంక్ గడచిన మూడు వారాల నుంచి పెట్రోల్ పంపిణీ నిలుపుదల చేయడం తో కార్మికులు, అధికారులు అనేక అవస్థలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు తెలిపారు. ప్రతి నెల స్టోర్ బంక్ ద్వారా అర్హత గల కార్మికుడికి 20 లీటర్ల పెట్రోల్ పంపిణీ చేసే యాజమాన్యం గత మూడు వారాల నుంచి పెట్రోల్ పంపిణీ నిలుపుదల చేయడంతో నాణ్యమైన పెట్రోల్ దొరకక కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. సింగరేణి బంక్ ద్వారా పెట్రోల్ పొందే కార్మికులకు ఎలాంటి సందేశాలు లేకుండానే ఒక్కసారిగా పెట్రోల్ పంపిణీ నిలుపుదల చేయడం తో కార్మికులంతా మణుగూరు పట్టణం లోని ప్రైవేట్ బంక్ లను ఆశ్రయించి విధులకు రాకపోకలు సాగిస్తున్నారు. శనివారం వరకు మణుగూరు పట్టణ బంక్ ల ద్వారా సాఫీగా సాగిన పెట్రోల్ పంపిణీ ఒక్కసారిగా పెట్రోల్ సంక్షోభం తలెత్తడం తో బంక్ ల ముందు నో స్టాక్ బోర్డ్ లు దర్శనం ఇవ్వడంతో కార్మికులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి షిఫ్ట్ చేసిన కార్మికులు విశ్రాంతి తీసుకోకుండా పెట్రోల్ కోసం పట్టణంలో సుడిగాలి పర్యటన చేయవలసిన దుస్థితి నెలకొందని ఆయన తెలిపారు. కార్మికుల పెట్రోల్ అవసరాలను గుర్తించి కొంత మంది వ్యాపారులు అదనపు ధరలకు పెట్రోల్ విక్రయిస్తూ కార్మికుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. గ్యాస్ సంక్షోభం నుంచి పూర్తి స్థాయిలో మణుగూరు ఏరియా తేరుకొక మునుపే సింగరేణి కార్మికులకు పెట్రోల్ పేరిట మరో గండం మీద పడడంతో కార్మికులు వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంధన ఆయిల్ సరఫరా చేసే వారితో సింగరేణి యాజమాన్యం ముందస్తుగా ఒప్పంద ప్రక్రియ ఉన్నప్పటికీ పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణ ఉద్రిక్తత వల్లనే పెట్రోల్ సరఫరాలో అంతరాయం తలెత్తుతుందన్న వాదన ఉన్నది. సింగరేణి యాజమాన్యం సంబంధిత ప్రతినిధులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి సింగరేణి పెట్రోల్ బంక్ ల ద్వారా పెట్రోల్ పంపిణీ నిరంతరాయంగా కొనసాగే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఆయన తెలియచేశారు. దేశ, రాష్ట్ర ఇంధన అవసరాల కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అత్యవసర సేవలు అందించే సింగరేణి కార్మికుల సేవలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి సింగరేణి కార్మికులకు ప్రత్యేక పెట్రోల్ కోటా కేటాయింపు చేయాలని ఆయన తెలిపారు. మణుగూరు పట్టణంలో పెట్రోల్ బంకు సేవలు పూర్తిగా నిలుపుదల కావడంతో అత్యంత అవసరాల పనుల కోసం దూర ప్రయాణాలు చేయలేని దుస్థితి కార్మిక కుటుంబాల్లో నెలకొందని ముఖ్యంగా వికలాంగులు, వృద్ధులు, మహిళలు, రోగగ్రస్తులు ఉన్న కార్మిక కుటుంబాలు ప్రత్యేక వాహనాల పైనే ఆధారపడి ప్రయాణం చేయవలసి వస్తుందని అందుబాటులో పెట్రోల్ , డీజిల్ బంక్ లో లేకపోవడం వల్ల కార్మిక కుటుంబాలు మానసిక వేదనకు గురి అవుతున్నాయని ఆయన తెలియచేశారు. ప్రస్తుత మార్కెట్ లో పెట్రోల్ సంక్షోభం అలానే కొనసాగితే ఆ ప్రభావం నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాల పై పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఇప్పటికే కార్మికులు విధులకు రాకపోకలు సాగించాలంటే వాహనాల్లో పెట్రోల్ లేక చాలా అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆయన తెలియచేశారు.

పెట్రోల్ కొరత పరిస్థితి సంస్థ పనితీరుపై మాత్రమే కాకుండా కార్మికుల జీవన విధానంపై కూడా తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున సంస్థ ప్రగతి, కార్మిక సంక్షేమం ను దృష్టిలో ఉంచుకొని యాజమాన్యం త్వరిత గతిన సింగరేణి పెట్రోల్ బంక్ ల ద్వారా పెట్రోల్ పంపిణీ చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు.

# వెంకటాపురంలో గులాబీ సంబరాలు..

- **బి.ఆర్.ఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా వేడుకలు..**
- **కార్యకర్తలే పార్టీకి బలం, నాయకుల సందేశం..**
- **గులాబీ మయమైన బస్టాండ్ ప్రాంగణం..**




ఏప్రిల్ 27 డిడి 9 వార్త వెంకటాపు-రం.

భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని వెంకటాపురం మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 11 గంటలకు బస్టాండ్ సెంటర్లో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. మండల అధ్యక్షులు గంప రాంబాబు, సీనియర్ జిల్లా నాయకులు గోడవర్తి నరసింహమూర్తి, ముఖ్య అతిథులుగా పాల్గొని బిఆర్ఎస్ స్తూపం వద్ద గులాబీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల ఆశయాలతో ఏర్పడిన పార్టీ బిఆర్ఎస్ అని, కార్యకర్తలే పార్టీకి బలం అని, ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ ఎల్లప్పుడూ ముందు ఉండాలని, మండల అభివృద్ధికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు. బస్టాండ్ ప్రాంగణం గులాబీ జెండాలతో కలకలాడగా, కార్యకర్తలు మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.



# పంచాయితీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి..

గోవిందరావుపేట,ఏప్రిల్ 27( డి డి 9 వార్త)

గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. సోమవారం గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు గోవిందరావుపేట మండల విస్తృత స్థాయి సమావేశం గోవింద రావుపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో దుస్సా సతీష్ అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా రాజేందర్ హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందాయని విమర్శించారు. అనేక సంవత్సరాలుగా గ్రామాలకి సేవలు అందిస్తూ పారిశుద్ధ్య నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న పంచాయతీ కార్మికుల్ని పాలకులు విస్మరించడం సోషనీయమని అన్నారు. చాలీచాలనీ వేతనాలతో దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం 26000 చెల్లించాలని ప్రతి కార్మికునికి రెగ్యులరైజ్ చేయాలని, ఈఎస్ఐ,పిఎఫ్, పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు... గ్రామపంచాయతీ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక... గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ సిఐటియు అనుబంధ యూనియన్ గోవింద రావుపేట మండల అధ్యక్షులుగా దుస్స సతీష్ ప్రధాన కార్యదర్శిగా గరుగు ఐలయ్య, కోశాధికారిగా సంజీవరెడ్డి సోషల్ మీడియా ఇన్చార్జి సూరారపు రాజు , ఉపాధ్యక్షులు గొట్టిపర్తి సీతారాములు సప్పిడి నరసమ్మ ఎండి అబీబ్ ఖాన్ కార్యదర్శులుగా బానోతు శశి కుమార్ సమ్మయ్య కమిటీ సభ్యులుగా నాగేష్ జన్ను సమ్మక్క, జిమ్మిలాల్ లక్ష్మీనారాయణ నరసమ్మ, విజయకుమారి, తదితరులని ఎన్నుకోవడం జరిగింది




# మల్లూరు శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుడికి బస్సు సర్వీస్ ప్రారంభం

మంగపేట ఏప్రిల్ 27డీడీ 9 వార్త

ఎటునాగారం నుంచి శ్రీ మల్లూరు నరసింహస్వామి టెంపుల్ కు నేరుగా బస్ సర్వీస్ ప్రారంభమైంది. ఈ కొత్త సర్వీస్ ప్రారంభం స్థానిక ప్రజలు, భక్తులకు ఎంతో ఉపయుక్తంగా మారింది. ఇప్పటివరకు మల్లూరు శ్రీ లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ నుంచి ఏటూరునాగారం వెళ్లాలంటే మంగపేట, ములుగు వంటి ప్రాంతాలకు మారి వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ నేపథ్యంలో ప్రజల నుండి వచ్చిన వినతులను పరిగణనలోకి తీసుకున్న రవాణా శాఖ అధికారులు కొత్త బస్ సర్వీస్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సర్వీస్ ద్వారా మల్లూరు నుంచి నేరుగా వరకు ప్రయాణం సులభతరం అయింది. ముఖ్యంగా దేవాలయ దర్శనానికి వచ్చే భక్తులు ఇకపై ఎటువంటి మార్పులు లేకుండా నేరుగా గమ్యస్థానానికి చేరుకోగలుగుతున్నారు. స్థానిక ప్రజలు ఈ సేవపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు. “ఇప్పటివరకు చాలా కష్టంగా ప్రయాణించాల్సి వచ్చేది. ఇప్పుడు నేరుగా బస్సు రావడం వల్ల చాలా సౌకర్యంగా మారింది” అని గ్రామస్థులు తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ బస్ సర్వీస్‌ను ప్రయాణికుల రద్దీని బట్టి మరింత విస్తరించే అవకాశముంది. అవసరమైతే అదనపు ట్రిప్పులు కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడానికి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ కొత్త సర్వీస్ ప్రారంభమైందని అధికారులు పేర్కొన్నారు.



# మణికొండలో బిఆర్ఎస్ నిరసన గళం

- శ్మశానవాటిక దారిని పునరుద్ధరించాలని డిమాండ్
- నరసింహస్వామి ఆలయం వద్ద శాంతియుత నిరసన
- ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వీడాలి
- బిఆర్ఎస్ అధ్యక్షుడు సీతారం ధూళిపాళ
- మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 27 డిడి 9 వార్త**

అపరిష్కృత ప్రజా సమస్యల పరిష్కారం కోసం మణికొండ బిఆర్ఎస్ శ్రేణులు నిరసన బాట పట్టారు. పుప్పాలగూడ శ్మశాన వాటికకు వెళ్లే పురాతన రహదారిని మూసివేయడాన్ని నిరసిస్తూ సోమవారం నరసింహస్వామి ఆలయం వద్ద పార్టీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు. పార్టీలకు అతీతంగా స్థానిక యువత,మహిళలు, వయోజనులు ఈ ధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షుడు సీతారం ధూళిపాళ మాట్లాడుతూ. పుప్పాలగూడ శ్మశాన వాటికకు దశాబ్దాలుగా ఉన్న దారిని అక్రమంగా మూసివేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనేకమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.




వారం రోజుల క్రితం వీధి వ్యాపారులను తొలగించిన అధికారులు, ఆక్రమణకు గురైన శ్మశాన వాటిక దారిని ఎందుకు పునరుద్ధరించడం లేదో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకుంటే నిరసనలను మరింత ఉధృతం చేస్తామని అధికారులను హెచ్చరించారు.

**ఘనంగా జెండా పండుగ**

మరోవైపు బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మణికొండ మున్సిపాలిటీ పరిధిలో గులాబీ శ్రేణులు 'జెండా పండుగ'ను ఘనంగా నిర్వహించారు.పుప్పాలగూడ కూడలి,మణికొండ పాత ఆంధ్రాబ్యాంక్ సెంటర్ వద్ద పార్టీ జెండాలను ఆవిష్కరించారు.25 ఏళ్ల క్రితం ఉద్యమానికి ఊపిరిపోసి,ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన స్ఫూర్తితోనే నేడు ప్రజా సమస్యలపై పోరాడుతున్నామని నాయకులు పేర్కొన్నారు.ఈ వేడుకల్లో పార్టీ కార్యకర్తలు, అభిమానులు,స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని 'జై తెలంగాణ జై కేసీఆర్' నినాదాలతో మారుమోగించారు.ఈ నిరసన మరియు వేడుకల కార్యక్రమాల్లో మణికొండ బిఆర్ఎస్ నేతలు,వార్డు ప్రతినిధులు అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని హిందూ సంఘాల డిమాండ్..

- ఎమ్మార్వో, ఎంపీవోలకు వినతిపత్రం... గో సంరక్షణపై ఆందోళన వ్యక్తం

**కొత్తూరు 27 ఏప్రిల్ డిడి 9 వార్తా ప్రతినిధి**

కొత్తూరు, ఏప్రిల్ — గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ కొత్తూరు హిందూ సంఘాల నాయకులు ఎమ్మార్వో కార్యాలయంలో, అలాగే ఎంపీవోకు వినతిపత్రం సమర్పించారు. గో సండే కార్యక్రమం భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో గోవుకు ప్రత్యేకమైన స్థానం ఉందని పేర్కొన్నారు. ఒక మనిషి రోజు ప్రారంభం నుండి ముగింపు వరకు గోవు ఆధారిత ఉత్పత్తులపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాడని తెలిపారు. వ్యవసాయం, పాల పరిశ్రమలు, పౌష్టికాహార రంగాల్లో గోవు కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు.

హిందూ ధర్మంలో గోమాతను పవిత్రంగా పూజిస్తారని, పురాణాలలో కామధేనువుగా వర్ణించారని గుర్తుచేశారు. గోమాతలో సకల దేవతలు నివసిస్తారని నమ్మకం ఉందని, గోవును పూజించడం ద్వారా ఆశీస్సులు లభిస్తాయని పేర్కొన్నారు. అయితే, గోవులను హతమార్చడం మరియు గోమాంసం వినియోగం ద్వారా హిందూ సంప్రదాయాలను అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గోమాతకు జాతీయ జంతువు హోదా కల్పించే వరకు ప్రతి హిందూ పౌరుడు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శివకుమార్ చారి, అరవింద్ మీర్జా, సందీప్ సింగ్, కాలురాం, పవన్, రింగు, మూలారం, కాలు శర్మ, భీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మం అంటే పూజ కాదు అది ఒక జీవన మార్గం



- ఆధునికతలో మన మూలాలను మర్చిపోవద్దు
- ప్రతి ఇల్లూ ఒక ధర్మ పాఠశాల కావాలి
- ఉప్పరపల్లి హైందవనగర్ హిందూ సంమేళనంలో గరికపాటి పిలుపు

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 28 డిడి 9 వార్త**

ఉప్పరపల్లిలోని హైందవ నగర్ వేదికగా ఆదివారం సాయంత్రం నిర్వహించిన భవ్య హిందూ మహాసమ్మేళనం ఆధ్యాత్మిక చైతన్యంతో ఉప్పొంగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త, పద్మశ్రీ పురస్కార గ్రహీత,మహా సహస్రావధాని డా.గరికపాటి నరసింహారావు తన ధర్మ ప్రబోధంతో హింధువులను మంత్రముగ్ధులను చేశారు. ఆయన రాకతో ఉప్పరపల్లి పరిసర ప్రాంతాలన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.ఈ సమ్మేళనంలో గరికపాటి నరసింహారావు మాట్లాడుతూ..హిందూ ధర్మం అనేది కేవలం కొన్ని పూజలు, వ్రతాలకు పరిమితమైనది కాదు,అది ఒక ఉన్నతమైన జీవన విధానం,మన పూర్వీకులు అందించిన సనాతన సంస్కృతిని,గొప్ప విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి యువతపై ఎంతైనా ఉందన్నారు. ఆధునికతలో మునిగిపోతూ మన మూలాలను మర్చిపోకూడదని హితవు పలికారు.ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని,హిందూ ఐక్యతే సమాజ శ్రేయస్సుకు మూలమని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

అనంతరం ఆర్ఎస్ఎస్ వనవాసి కళ్యాణ ఆశ్రమ్ విద్యా ప్రముఖ్ కొరిగింజ రాంచంద్రయ్య, ఆర్ఎస్ఎస్ భాగ్యనగర్ విభాగ్ కార్యవాహిక గోవర్ధన్ లక్ష్మి ప్రసంగిస్తూ.. ప్రతి తల్లీ తన బిడ్డలకు భారతీయ సంస్కృతిని అలవాటు చేయాలని పేర్కొన్నారు.. మన మూలాలు మర్చిపోవద్దని సమాజంలో పెద్దలను గౌరవించాలని, మన పిల్లలకు మన సంప్రదాయాలు నేర్పించాలని అన్నారు.ఈ మహాసమ్మేళనానికి వేలాదిగా తరలివచ్చిన హిందువులు, మహిళలు,యువకులతో హైందవ నగర్ కిక్కిరిసిపోయింది.ఉప్పరపల్లి గ్రామస్తులు,యువత వాలంటీర్లుగా మారి క్రమశిక్షణతో సభను విజయవంతం చేశారు. నిర్వాహక కమిటీ సభ్యులు గరికపాటి ని,ఇతర అతిథులను సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం 'జై శ్రీరామ్' నినాదాల మధ్య అత్యంత వైభవంగా ముగిసింది .

